### ఉత్తమ విద్యే లక్ష్యంగా
# ఐఐఐటిని తీర్చిదిద్దుతా

◆ రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

◆ స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్

2లో




ఆదిలాబాద్-మంచిర్యాల

సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

శనివారం 14 డిసెంబర్ 2024 , పేజీలు 06




### గ్రూప్ 2 పరీక్ష కొరకు
## పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలి

**-జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 13 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**

గ్రూప్ 2 పరీక్ష కొరకు జిల్లాలో ఏర్పాటుచేసిన 18 పరీక్ష కేంద్రాలలో పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సంక్షేమ పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్.పి. శ్రీనివాసరావు, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పరీక్షల నోడల్ అధికారి దీపక్ తివారిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 15,16 తేదీలలో జరగనున్న గ్రూప్ 2 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రం ప్రాంగణం, ముఖ్య పర్యవేక్షకులు గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పర్యవేక్షించాలని, అవసరమైన ఫర్నిచర్, వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈనెల 15, 16 తేదీలలో ప్రతిరోజు ఉదయం,మధ్యాహ్నం 2పేపర్లు ఉంటాయని,పరీక్ష కేంద్రంలో అనుమతిలేని సెల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ పరికరాలు, షూలు గేటు బయట తీసుకొని పరీక్షా సమయం పూర్తయ్యే వరకు భద్రపరచాలని,అభ్యర్థులు పరీక్ష సమయానికి గంట ముందే పరీక్ష



కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. ఉదయం పరీక్షకు 9:30గంటలకు,మధ్యాహ్నం పరీక్షకు రెండున్నర గంటలకు గేట్లు మూసి వేయడం జరుగుతుందని,తదుపరి ఎవరిని అనుమతించవద్దని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని,పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని పిటిజి గురుకుల బాలుర పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న గ్రూప్ టూ పరీక్షల కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య పర్యవేక్షకులు,శాఖ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మహిళా సమాఖ్య భవన
## ఏర్పాటుకు స్థల పరిశీలన

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ ఆదేశం ప్రకారం జిల్లా కేంద్రంలో మహిళ సమాఖ్య భవనం ఏర్పాటు కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ పరిధిలోగల పాత మంచిర్యాల ప్రాంతంలో మహిళ సమాఖ్య భవనఏర్పాటు కొరకు స్థలాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



### ఇందిరమ్మ
### ఇండ్ల సర్వేను సమర్థవంతంగా
## నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి , సూర్య సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ పరిధిలో గల 22,24 వార్డులలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం నీడ కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని, ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### వసతి గృహాల్లో నాణ్యతతో కూడిన
## భోజనాన్ని అందించాలి

**- జిల్లా పాలనాధికారి రాజర్షి షా**

**ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్ :**

బోథ్ మండలం లోని గిరిజన ఆశ్రమ పాఠశాలను జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ



సందర్భంగా వంటగదిని, విద్యార్థుల కొరకు వండిన వంటలను, విద్యార్థులకు అందించే బియ్యాన్ని,సరుకులను పరిశీలించారు. సరుకులు పాడవకుండా జాగ్రత్తగా భద్రపరచాలని, బియ్యం ఏ రోజుకారోజు సరిపడినంత తీసుకొని వాడుకోవాలని, బియ్యం కింద పడేసి వేస్ట్ చేయొద్దని తెలిపారు. వంట కోసం, తాగునీటి కొరకు నీరు వాడుతున్నారో అడిగి తెలుసుకొని ఆర్ ఓ ప్లాంట్ ను పరిశీలించారు. వంట చేసేటప్పుడు, విద్యార్థులకు భోజనం వడ్డించే క్రమంలో చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, అలాగే చేతులకు గ్లౌస్,నెత్తికి టోపీ పెట్టుకోవాలని సిబ్బందికి సూచించారు. వసతి గృహాలకు సరఫరా చేస్తున్న బియ్యం, ఇతర సరుకులు, కూరగాయలు బాగా లేనట్లయితే తిరిగి పంపించి నాణ్యతా గల వస్తువులు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థినీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులను టీచర్స్ రోజూ వస్తున్నారా? పాఠాలు అర్థమయ్యేలా చెబుతున్నారా ? ఇప్పటి వరకు ఎన్ని ఛాప్టర్లు అయ్యాయి? భోజనం సౌకర్యం, ఇతర మౌలిక సదుపాయాల విషయాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల్లో అభ్యాస సామర్థ్యాలను పెంపొందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.అనంతరం మధ్యహ్నం భోజనంలో వండిన వంటలు మెనూ ప్రకారం చేశారా లేదా పరిశీలించి, మెనూ మారిందని విద్యార్థులకు రాగిజావా, కోడిగుడ్డు, చికెన్ కర్రీ, బటర్ మిల్క్ అందించడం జరుగుతుందని, ఆహార భద్రత కమిటీ ప్రతీ రోజూ పర్యవేక్షించాలని అన్నారు.రేపటి డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవంలో ప్రజాప్రతినిధులు తల్లిదండ్రులను ఆహ్వానించాలని వారు విద్యార్థులతో కలిసి భోజనం చేస్తారని తెలిపారు. కలెక్టర్ వంట ఆర్డీఓ వినోద్ కుమార్, తహసిల్దార్ సుభాష్ చందర్, ప్రత్యేకాధికారి మహ్మద్ వహీద్, హెడ్మాస్టర్ శంకర్, వార్డెన్ ప్రియ, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.



### పజల ప్రాణాలు
## పోతున్న పట్టించుకోరా

**- జాతీయ రహదారిని పరిశీలించిన పీడీ రామకృష్ణ**

**సోన్,సూర్య మేజర్ న్యూస్:**

జాతీయ రహదారి మా గ్రామం పాలిట శాపంగా మారిందని.. రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు పోతున్న పట్టించుకోరా అంటూ కడ్తాల్ గ్రామస్తులు ఎన్ హెచ్ ఏ ఐ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో 44 జాతీయ రహదారిని ఎన్ హెచ్ ఏ ఐ పీడీ రామకృష్ణ శుక్రవారం పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడారు. రహదారి వెడల్పులో భాగంగా గ్రామంలో ఫ్లై ఓవర్ నిర్మించారని దీంతో సర్వీస్ రోడ్డు లేకుండా రహదారిని ఏర్పాటు చేశారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఉన్న సర్వీస్ రోడ్డును రహదారిలో కలపడం వలన గ్రామస్తులకు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోయారు. స్పందించిన పీడీ వారం రోజుల్లో రహదారిపై స్పీడ్ బ్రేకర్లు, సర్వీస్ రోడ్డు విషయమై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సర్వీస్ రోడ్డు యథా విధంగా ఏర్పాటు చేసేంతవరకు నిరాహార దీక్షలు కొనసాగిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.



సూర్య
శనివారం 14 డిసెంబర్ 2024

# ఉత్తమ విద్యే లక్ష్యంగా ఐఐఐటిని తీర్చిదిద్దుతా

**- రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



**నిర్మల్ ప్రతినిధి (బాసర), సూర్య మేజర్ న్యూస్**

ఉత్తమ విద్యే లక్ష్యంగా బాసర ఐఐఐటిని తీర్చిదిద్దుతామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా పర్యటనలో భాగంగా ఆర్జీయూకేటీ బాసరను మంత్రి సందర్శించారు. క్యాంపస్ కు చేరుకున్న మంత్రి కి జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైస్ ఛాన్సలర్, విద్యార్థులు పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తదనంతరం సమావేశ మందిరంలో అధికారులతో కలిసి మంత్రి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, వీసి విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న కోర్సులు, భోజన శాల,వసతి గృహాల నిర్వహణ విద్యార్థులకు అందిస్తున్న వసతులు, సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలను మంత్రికి వివరించారు. విద్యార్థుల అభిప్రాయాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం అందించాలని, ఫ్యాకల్టీ సరిపడా లేక సిలబస్ పూర్తి కావడం లేదన్నారు. స్టూడెంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలని, అమ్మాయిల కోసం గైనకాలజిస్ట్ ను ప్రత్యేకంగా ఇక్కడే ఉంచాలని కోరారు. స్కాలర్ షిప్స్ లేక సర్టిఫికెట్స్ తీసుకోలేక పోతున్నామని తెలిపారు. బెడ్స్, జనరల్ స్టోర్, కౌన్సిలర్ లు, స్టేడియం, మెస్ కాంట్రాక్టర్ ను మార్చాలని, మెస్ ల సంఖ్యను పెంచాలని కోరారు. ఇంజనీర్ విద్యార్థులకు లాప్టాప్‌లు,ఇంటర్నెట్ సదుపాయం వైఫై, లైబ్రరీలో వివిధ కంపిటేషన్ పుస్తకాలు, క్రీడలకు సంబంధించి పీడిలను ఏర్పాటు చేయాలని విద్యార్థులు మంత్రిని కోరారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, ఉత్తమ విద్యే లక్ష్యంగా ఐఐఐటీ తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. వివిధ అభివృద్ధి పనులకు తక్షణం 1 కోటి రూపాయలను మంజూరు చేస్తున్నట్టు మంత్రి ప్రకటించారు. విద్యార్థులందరిని కలవడం ఆనందంగా ఉందని, బాసర సరస్వతి దేవీ ప్రాముఖ్యతను గుర్తించి అప్పటి ప్రభుత్వం 2008లో ఐఐఐటి ప్రారంభించిందని తెలిపారు. ఆర్జీయూకేటీ బాసరను ఉత్తమ విద్యా సంస్థగా ఎదిగేందుకు అవసరమైన చర్యలను చేపట్టేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రధానంగా తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థలను మెరుగుపరచాలన్న లక్ష్యంతో పనిచేస్తుందని, ప్రీ ప్రైమరీ నుండి ఉన్నత విద్య వరకు ప్రతిష్టాత్మకమైన పాలసీ తీసుకురాబోతున్నట్లు చెప్పారు. క్యాంపస్ లో దాదాపు 9 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని, నాణ్యమైన విద్యానందించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతిభావంతులైన విద్యార్థులు ఐఐఐటి లో ప్రవేశాలు పొందుతారని, విద్యతోపాటు మెరుగైన వసతి, సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. బాసర ఐఐఐటి పూర్వ విద్యార్థులు దేశంలో వివిధ రంగాలలో రానిస్తున్నారని, విద్యార్థులందరూ కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు,ప్రజాప్రతినిధులు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు రామారావు పటేల్, ఎంఎల్ సి లు బాలూరి వెంకట్, దండే విట్టల్, ఆర్డీఓ లు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, తహసీల్దార్ పవన్ చంద్ర,ఎంపీడివో అశోక్,అధికారులు, ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంఛార్జి మంత్రి సీతక్క బోథ్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**ఆదిలాబాదు టౌన్,సూర్య మేజర్ న్యూస్ :**

ఇంఛార్జి మంత్రి సీతక్క బోథ్ పర్యటన ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా. ఆదిలాబాదు ఇంచార్జీ మంత్రి పంచాయితి రాజ్ , గ్రామీణాభివృద్ధి,మహిళా శిశుసంక్షేమశాఖ



ఇంఛార్జి మంత్రి సీతక్క బోథ్‌లో నేడు పలు కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేయనున్నందున జిల్లా పాలనాధికారి ఏర్పాట్లను పరిశీలించారు. మంత్రి సీతక్క నేరడిగొండ బాలికల ఆశ్రమ పాఠశాలలో మధ్యహ్నాం ఒంటిగంటకు డైట్ మెనూ ప్రారంభించి విద్యార్థులతో భోజనం చేస్తారని ఆన్నారు. అనంతరం పరిచయగార్డెన్‌లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని, అనంతరం 63 లక్షలతో నూతనంగా నిర్మించిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంను ప్రారంభిస్తారని ఆన్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలనీ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లోపల, బయట పరిశుభ్రంగా ఉంచాలని, ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా ముందస్తుగా ఆన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వినోద్ కుమార్, తహసీల్దార్ సుభాష్ చందర్, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల్లో అభ్యాస సామర్థ్యాలను

# పెంపొందించాలి

**- జిల్లా పాలనాధికారి రాజర్షి షా**

**బోథ్, నవంబర్ 13,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలం లోని గిరిజన ఆశ్రమ పాఠశాలను జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగదిని, విద్యార్థుల కొరకు వండిన వంటలను, విద్యార్థులకు అందించే బియ్యాన్ని , సరుకులను పరిశీలించారు. సరుకులు పాడవకుండా జాగ్రత్తగా భద్రపరచాలని, బియ్యం ఏ రోజుకారోజు సరిపడినంత తీసుకొని వాడుకోవాలని,వంట కోసం, తాగునీటి కొరకు ఏ నీరు వాడుతున్నారో అడిగి తెలుసుకొని ఆర్ఓ ప్లాంట్ ను పరిశీలించారు. వంట చేసేటప్పుడు , విద్యార్థులకు భోజనం వడ్డించే క్రమంలో చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, అలాగే చేతులకు గ్లౌస్, నెత్తికి టోపీ పెట్టుకోవాలని సిబ్బందికి సూచించారు. వసతి గృహాలకు సరఫరా చేస్తున్న బియ్యం, ఇతర సరుకులు, కూరగాయలు బాగా లేనట్లయితే తిరిగి పంపించి నాణ్యతా గల వస్తువులు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థినీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులను భోజనం సౌకర్యం, ఇతర మౌలిక సదుపాయాల విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల్లో అభ్యాస సామర్థ్యాలను పెంపొందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం మధ్యహ్నాం భోజనం లో వండిన వంటలు మెనూ ప్రకారం చేశారా లేదా పరిశీలించి, మెనూ మారిందని విద్యార్థులకు రాగిజవా, కోడిగుడ్లు, చికెన్ కర్రీ, బటర్ మిల్క్ అందించడం జరుగుతుందని, ఆహార భద్రత కమిటి ప్రతీ రోజూ పర్యవేక్షించాలని ఆన్నారు. రేపటి డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవం లో ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు ఆహ్వానించాలని వారు విద్యార్థులతో కలసి భోజనం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వినోద్ కుమార్, తహసిల్దార్ సుభాష్ చందర్, ప్రత్యేకాధికారి మహ్మద్ వహీద్, హెడ్మాస్టర్ శంకర్, వార్డెన్ ప్రియ, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.



### ప్రభుత్వాలు,ప్రజా ప్రతినిధులు మారినా

# అభివృద్ధికి నోచుకోని ప్రభుత్వ ఆసుపత్రి

**- ఆసుపత్రి పై దృష్టి సారించి మెరుగైన వైద్యం అందేలా చూడాలి చూడాలి**
**- ఎంసిపిఐయు పార్టీ నాయకుల డిమాండ్**




**బెల్లంపల్లి,డిసెంబర్ 13,సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ల ఆధ్వర్యంలో సందర్శించి ప్రజలకు అందిస్తున్న వైద్య వివరాలతో పాటు సౌకర్యాల గురించి పేషెంట్లను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఏడు మండలాల ప్రజలకు పెద్దదిక్కని, ఇక్కడికి తరచూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు అనారోగ్య సమస్యలతో వస్తూ ఉంటారని, వారికి మెరుగైన వైద్యం అందడం లేదని, చిన్న చిన్న సమస్యలకు కూడా మంచిర్యాల ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నారని, ఇక్కడ పనిచేసే డాక్టర్లు డిప్యూటేషన్ పై వచ్చారని, రెగ్యులర్ డాక్టర్లను ఏర్పాటు చేయాలని, జనరల్ సర్జన్ తో పాటు, మరో గైనకాలజిస్టు, స్టాఫ్ నర్సులను ఈ ఆసుపత్రిలో నియమించాలని, స్టాఫ్ ను పెంచాలని, 100 పడకల ఆసుపత్రికి ఉండవలసిన సౌకర్యాలు, వసతులతో పాటు, అన్ని రకాల వైద్య పరికరాలు, మందులు అందుబాటులో ఉంచాలని, నియోజకవర్గ ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు ఆసుపత్రిని పర్యవేక్షిస్తూ రోగుల బాగోగులతో పాటు ఆసుపత్రి అభివృద్ధికి కావలసిన నిధులను,వైద్యులను,సిబ్బందిని ఏర్పాటు చేసే విధంగా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, అన్ని రకాలుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులు మెరుగు పడాలంటే ముఖ్యమంత్రితో మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీ లు ప్రజా ప్రతినిధులతో పాటు ప్రభుత్వ ఆధీనంలో పనిచేసే అన్ని శాఖల ఉద్యోగులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం తీసుకున్న విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, జీవో విడుదల చేయాలని, పేదవాడికి రోగం వస్తే ప్రభుత్వం ఆసుపత్రికి వెళ్లే వారి ఓట్లతో గెలిచిన పాలకులు కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లే పద్ధతిని విరమించుకోవాలని మేడి పండు చూడు మేలిమై యుండును పొట్ట వైపు చూడు పురుగులుండు అనే చందంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఉందని, పైకి మాత్రం వంద పడకల ఏరియా ఆసుపత్రి బిల్డింగును మాత్రమే నిర్మించారు కానీ లోపల ఎటువంటి సౌకర్యాలు లేవని, ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి ఆస్పత్రి పై దృష్టి సారించి సరైన వైద్యనిపులతో పాటు, సరిపడు సిబ్బందిని ఏర్పాటు చేయాలని, అధునాతనమైన వైద్య పరికరాలు, సౌకర్యాలు, వసతులు కల్పించాలని, చీటికిమాటికి మంచిర్యాలకు రిఫర్ చేసే పని లేకుండా ఇక్కడే అన్ని సౌకర్యాలతో ఉండేలా ఆస్పత్రిని అభివృద్ధి చేయాలని అన్నారు, లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో పోలోజు రామకృష్ణ, తొగరి రాహుల్, బాపు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గ్రూప్-2 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఈ నెల 15, 16 తేదీలలో జరగనున్న గ్రూప్-2 పరీక్షను సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో డి.సి.పి. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, అదనపు డి.సి.పి. రాజు ఆటో కలిసి ముఖ్య పర్యవేక్షకులు, పరిశీలకులు, రూట్ అధికారులతో పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరీక్ష నిర్వహణ కొరకు 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 14 వేల 951 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష నిర్వహణ కొరకు నోడల్ అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, పోలీస్ నోడల్ అధికారిగా బెల్లంపల్లి ఎ.ఆర్. ఎ.సి.పి. సుందర్, రీజియన్ కో-ఆర్డినేటర్‌గా బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ దేవేందర్‌రెడ్డి లను నియమించడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రానికి ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు, శాఖ అధికారులు, ఐడెంటిటీ, బయోమెట్రిక్ వెరిఫికేషన్, రూట్, జాయింట్ రూట్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించడం జరిగిందని



తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని, త్రాగునీరు, మూత్రశాలలు, నిరంతర విద్యుత్ సరఫరా ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 8:30 గంటలు, మధ్యాహ్నం 1.30 గంటల నుండి పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు గేట్లు మూసివేయడం జరుగుతుందని, తదుపరి ఎవరిని అనుమతించడం జరగదని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్, ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు, పాస్ పోర్టు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర ఒరిజినల్ ఫోటో ఐడెంటిటీ కార్డు), నలుపు, నీలం బాల్ పెన్నులు తెచ్చుకోవాలని తెలిపారు. హాల్ టిక్కెట్‌పై గత 3 నెలల లోపు దిగిన ఫొటో అతికించాలని, హాల్ టిక్కెట్ ఎ4 కాగితంపై ప్రింట్ తీసుకోవాలని, హాల్ టిక్కెట్ సరిగా లేనట్లయితే అభ్యర్థి 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని గెజిటెడ్ అధికారి ద్వారా అటెస్ట్ చేయించుకొని వెబ్‌సైట్‌లో ఉన్న నమూనాలో సంతకం చేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు



ఒక రోజు ముందుగానే వారికి కేటాయించిన పరీక్ష కేంద్రాలను నిర్ధారించుకోవాలని,పరీక్షా సమయం కంటే ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, పేజర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యులేటర్,ఎనలాగ్/ డిజిటల్ గడియారాలు ,బ్లూటూత్‌లు లోపలికి అనుమతించబడవనితెలిపారు.హాల్‌టికెట్, వెరిఫికేషన్ కొరకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష ఓ.ఎం.ఆర్. విధానం ద్వారా జరుగుతుందని, అభ్యర్థులు హాల్ టికెట్ ప్రకారం వారికి కేటాయించిన గదులలోకి సమయానికి వెళ్లాలని తెలిపారు. ఈ నెల 15న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్ -1, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, 16వ తేదీ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-3, మధ్యాహ్నం 3 గంటల వరకు సాయంత్రం 5.30 గం?ల వరకు పేపర్ -4 పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఉదయం పరీక్షకు మధ్యాహ్నం 12:30 గంటలు, మధ్యాహ్నం పరీక్షకు సాయంత్రం 5.30 గంటల వరకు అభ్యర్థులు పరీక్షా కేంద్రం గదిలోనే ఉండాలని, పరీక్ష రాసిన అనంతరం ఓ. ఎం. ఆర్. షీట్‌లను ఆయా ఇన్విజిలేటర్లకు అందించి పరీక్ష ప్రశ్నాపత్రమును తీసుకువెళ్లవచ్చని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు.

డి సి పి మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ పరీక్షా కేంద్రం సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. స్ట్రాంగ్ రూముల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడంతో పాటు ప్రశ్నాపత్రాలు తరలించే సమయంలో ప్రతి వాహనానికి ఇద్దరు ఆర్మడ్ పోలీస్ అధికారులను కేటాయించడం జరుగుతుందని, ప్రతి పరీక్ష కేంద్రానికి ఒక ఎస్ ఐ, ఒక మహిళా పోలీస్ అధికారిని నియమించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

జన్నారం అటవీ డివిజన్ కార్యాలయంలో

# ఉన్న ఫర్నిచర్ జప్తు చేసిన కోర్టుఅధికారులు

**జన్నారం, డిసెంబర్ 13, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలంలోని అటవీ డివిజన్ కార్యాలయంలో గోదావరిఖని లేబర్ కోర్ట్ ఆదేశాల మేరకు లక్షట్ పేట కోర్టు అధికారులు,ఎండి యూసిప్,( బెలిఫ్) ప్రాసెస్ సర్వెయర్లు సాయికుమార్, సంధ్యారాణి శుక్రవారం ఎఫ్డిఓ కార్యాలయంలో ఉన్న ఫర్నిచర్‌ను సీజ్ చేశారు.జన్నారం డివిజన్ కార్యాలయంలో యానిమల్ ట్రాకర్‌గా విధులు నిర్వహిస్తున్న బియ్యాల లింగయ్యను అటవీ డివిజన్





అ ది కా రు లు తొలగించడంతో తాను న ష్ట పో య ా న ని గోదావరిఖని లేబర్ కోర్టును ఆశ్రయించగా లేబర్ కోర్టు 18 జూన్ 2024లో మళ్లీ విధులలో తీసుకోవాలని డివిజన్ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, డివిజన్ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో తిరిగి మళ్లీ బియ్యాల లింగయ్య కోర్టును ఆశ్రయించారు.డివిజన్ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో బియ్యాల లింగయ్య ను విధులలో తీసుకోకపోవడంతో జన్నారం మండల కేంద్రంలోని అటవీ డివిజన్ కార్యాలయంలో ఉన్న ఫర్నిచర్ సీజ్ తో పాటు, తాళ్ల పేట్ రేంజ్ కార్యాలయం లోని ఫర్నిచర్, ఇతర సామగ్రిని జప్తు చేయాలని కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు అధికారులు ఆయా కార్యాలయంలో ఉన్న ఫర్నిచర్, టేబుల్లు, కుర్చీలు, కంప్యూటర్లు, బీరువాలు, ఒక మహీంద్రా జీప్, ఇతర సామాగ్రిని సీజ్ చేసి కోర్టుకు తరలించారు. ఈ విషయం పై మంచిర్యాల డీ ఎఫ్ ఓ. జన్నారం ఇంచార్జి ఎఫ్డీఓ శివ్ ఆశిష్ సింగ్‌ను సంప్రదించగా గోదావరిఖని లేబర్ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టులో పిటిషన్ వేసినట్లు తెలిపారు.

---

# త్వరలో జర్నలిస్టులకు తీపి కబురు

## - టీయూడబ్ల్యూజే నేత నగునూరి శేఖర్

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు త్వరలో తీపి కబురు అందుతుందని టీయూడబ్ల్యూజే నేత నగునూరి శేఖర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా టియుడబ్ల్యూజే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల సమస్య , హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కారం అవుతాయని త్వరలో సీఎం రేవంత్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ప్రకటిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ



విలేకరుల కోసం ప్రత్యేక శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, టీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు ఎస్ తారు, మేకల శ్రీను,రాధాకృష్ణ చారి,బిక్కాజీ, తిరుపతి చారి,అబ్దుల్ హన్నాన్,విజయ్, సాయి,రవి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

---

# ఖోడద్‌లో జిల్లాస్థాయి ఖోఖో పోటీలు



**తలమడుగు,డిసెంబర్13,సూర్య మేజర్ న్యూస్:**

జిల్లాస్థాయి ఖోఖో పోటీలు మా ఖోడద్ గ్రామంలో పెట్టడానికి కృషి చేసిన జిల్లా ఖోఖో అసోసియేషన్ కి రామగుండం డి.ఎస్.పి నర్సింలు అభినందనలు తెలియజేశారు. తలమడుగు మండలంలోని ఖోడద్ గ్రామంలో జిల్లాస్థాయి ఖో ఖో పోటీలను జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆ కార్యక్రమాన్ని శుక్రవారం రోజు అతిథులు ప్రారంభించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు బోరన్న శ్రీకాంత్ రెడ్డి క్రీడాకారులకు సొంత డబ్బులతో స్పోర్ట్స్ టీ షర్ట్ లను క్రీడాకారులకు పంపిణీ చేయడం జరిగింది. జిల్లాస్థాయిలో క్రీడాకారులు రాణించి రాష్ట్ర స్థాయి వరకు ఆదిలాబాద్ జిల్లా పేరు తీసుకువెళ్లాలని ఆయన కోరారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో ముఖ్య అతిథులకు రాష్ట్రస్థాయి క్రీడాకారులకు ఇటీవల ప్రభుత్వ కొలువులు సాధించిన విద్యార్థులకు శాలువాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాకే ఆనంద్ రావు ఖోఖో జనరల్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి పిఈటి ప్రెసిడెంట్ పార్థసారథి కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రాష్ట్ర పాల్ దయానంద రెడ్డి కృష్ణ రామ్ కుమార్ బోథ్ అధికార ప్రతినిధి కిరణ్ కుమార్ గ్రామస్తులు శివకుమార్,పోచన్న క్రీడాకారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



---

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు

**తిర్యాని డిసెంబర్ 13 సూర్య మేజర్ న్యూస్**

తిర్యాని మండల కేంద్రానికి చెందిన కళ్యాణ అరుణ గతంలో అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందగా దానికి సంబంధించిన 50, 000 రూపాయల విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిత్తూరు సాగర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా ఆమె కుటుంబ సభ్యులకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమండ్ల వెంకటేశం గౌడ్, యూత్ అధ్యక్షులు పున్నం కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షులు మేడిశెట్టి శంకర్, సోషల్ మీడియా కన్వీనర్ బొక్కెనపల్లి కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్దే చిన్నయ్య, పులి వెంకటేష్, పెరుమండ్ల రంజిత్ గౌడ్, రాహుల్,వినోద్, అమీర్ శెట్టి గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారుల సౌకర్యార్థం ఇసుక తరలింపుకు ప్రత్యేక చర్యలు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,డిసెంబర్13,సూర్య మేజర్ న్యూస్**
జిల్లాలోని గృహ అవసరాలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో అవసరమైన ఇసుక తరలింపుకు వినియోగదారులతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ తో కలిసి రెవెన్యూ, పంచాయతీ, రోడ్లు భవనాలు, భూగర్భ జల, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లా అభివృద్ధి, ప్రజల సౌకర్యం కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ ల నుండి మరింత ఉత్పత్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, హాజీపూర్ మండలం వేంపల్లి, జైపూర్ మండలం వేలాల ఇసుక రిచ్ లకు పర్యావరణ అనుమతి తీసుకోవాలని, గ్రౌండ్ లెవెల్, ఫిజికల్ వెరిఫికేషన్, రీచ్ నిర్వహణకు ఇసుక నిల్వల భౌతిక అంచనా నివేదికల రూపకల్పన పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఇసుక అవసరాన్ని అంచనా నివేదిక రూపొందించాలని, ఇసుక రీచ్ లలో సిరిటేషన్ చేయాలని తెలిపారు. నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులను వేగవంతం చేయడంలో ఇసుక సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, భవన నిర్మాణానికి దాదాపు 25 వేల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం ఉంటుందని, తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, రోడ్డు భవనాల శాఖ, భూగర్భ జల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్దే సమాజ అభివృద్ధి

### - రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**నిర్మల్, డిసెంబర్ 13, సూర్య మేజర్ న్యూస్**
మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్, మహిళా, శిశు సంక్షేమ శాఖ, ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం నిర్మల్ కలెక్టరేట్ ప్రాంగణంలో అంబులెన్సులు, ఇందిరా మహిళా శక్తి, విజయ డైరీ క్యాంటీన్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విటల్ లతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం సమావేశం మందిరంలో అధికారులతో జిల్లా అభివృద్ధిపై మంత్రి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో అమలు చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం జిల్లాలో 1లక్ష 93 వేల దరఖాస్తులు వచ్చాయని, సమర్థవంతంగా సర్వే పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 57 సంక్షేమ వసతి గృహాలలో బాలశక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని 30వేల విద్యార్థులకు పౌష్టికారం, వైద్య చికిత్సలతో పాటు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మహిళలు అభివృద్ధి చెందినపుడే సమాజం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. పావలా వడ్డీకే కోటి మంది మహిళలకు రుణాలను అందిస్తామని అన్నారు. మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగేలా 17 రకాల వ్యాపారాలను గుర్తించామని అన్నారు. అభివృద్ధిలో మహిళలు భాగస్వాములు కావాలని కోరారు. బ్యాంకు రుణాలు తీసుకోవడం, తిరిగి చెల్లించడంలో జాతీయ స్థాయిలో అవార్డులు తీసుకున్నటువంటి జిల్లా మహిళలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. మహిళల కోసం ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. యువతకు ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. అభివృద్ధికి అందరూ సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. అనంతరం ఇందిరా క్రాంతి పథకం మహిళా సంఘాలకు 400 కోట్ల బ్యాంకి లింకేజీ చెక్కును, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అమ్మ రక్షిత కార్యక్రమ పోస్టర్లను మంత్రి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్న కళ్యాణి, మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, అధికారులు మహిళాలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### టీఎస్ యుటిఎఫ్

# జిల్లా మహాసభలు

**తలమడుగు,డిసెంబర్13,సూర్య మేజర్ న్యూస్**
టీఎస్‌యుటిఎఫ్ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని,తలమడుగు మండల అధ్యక్షులు కొల్లూరి శంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ బడులు పరిరక్షణ కోసం విద్యార్థుల,ఉపాధ్యాయుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న సంఘం యుటిఎఫ్. యుటిఎఫ్ కు రాష్ట్రంలో మంచి పేరున్న, నీతికి నిజాయితీకి నిలువెత్తు రూపం యుటిఎఫ్,అధ్యాయనం అధ్యాపనం సామాజిక స్పృహతో యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వంతో మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో ముందంజలో ఉంటుంది. ఈనెల 15 తేదీన ఆదిలాబాద్ లోని న్యూ అంబేద్కర్ భవన్లో జిల్లా మహా సభను విజయవంతం చేయాలని,మండల విద్యాధికారి వెంకట్రావుచే పోస్టర్ విడుదల చేయడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కే.శ్రీనివాస్, మరియు మండల కార్యదర్శిలు రమేష్, మురళి లు పాల్గొన్నారు.




### ఆదివాసి కోలవార్లు ఐక్యంగా ఉండి

# సమస్యలను ఎదుర్కోవాలి

### -కోలవార్ రాష్ట్ర అధ్యక్షులు బుర్స పోచయ్య

**బెజ్జూర్,డిసెంబర్ 14బీ సూర్య మేజర్ న్యూస్:**
బెజ్జూర్ మండల కేంద్రంలో శుక్రవారం ఆదివాసి కొలవార్ హక్కుల ఆత్మగౌరవ సభను రాష్ట్ర అధ్యక్షుడు బురుస పోచయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కొలవార్లకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని వారు అన్నారు. ఆదివాసి కోలవార్లను ఎస్టీ



జాబితా నుండి తొలగించాలని,ఈ నెల 16న ఉట్నూరులో కొలాంవార్లు కార్యాచరణ చేస్తున్నారన్నారు. కొలవార్లు ఎస్టి కాదన్న నిరాధారణ వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. మనకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను కోలాం వారు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారని,అడవిని నమ్ముకుని,అడవి ప్రాంతంలో నివసిస్తున్న కొలవార్లకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. ఆదివాసి కోలవార్లు అందరూ ఐక్యతగా ఉండి మనకు వచ్చే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కొలవార్ సంఘం మండల అధ్యక్షుడు పెద్దల సంతోష్,కొమురం భీం జిల్లా అధ్యక్షుడు దబ్బ బాపు,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కమ్మరి భీమయ్య,చింతల మానేపల్లి మండల అధ్యక్షుడు గాట్ల శంకర్, ఆదివాసి కొలవార్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్రం బక్కయ్య,పోల్క వెంకటేష్, మానేపల్లి వెంకటేష్,మహిళలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు సర్వే ప్రారంభం

**చింతలమానేపల్లి,డిసెంబర్ 13, సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రంలో కార్యదర్శి ఆషిఫ్ అలీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహాల ఎంపిక శుక్రవారం సర్వే చేపట్టారు. ప్రజా పాలనలో



ఇచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తూ పూరి గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల వద్దకు వెళ్లి లబ్ధిదారుల సమాచారం నమోదు చేస్తున్నారు. ఈ సర్వే ఎలాంటి అవకతాలు జరగకుండా ఆన్లైన్‌లో నమోదు చేస్తామని అన్నారు. వీరితోపాటు కరోబారి విలాస్ వెంట ఉన్నారు.

### రైతులు మొక్కజొన్నలో అధిక యూరియా వాడకాన్ని తగ్గించాలి- మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్

**సోన్, డిసెంబర్ 13 సూర్య మేజర్ న్యూస్:**
మండలంలోని సిద్దిలకుంటలో పలు మొక్కజొన్న క్షేత్రాలను మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ పరిశీలించడం జరిగింది. రైతులు మొక్కజొన్న పంటలో యూరియా వాడాల్సిన మోతాదుకు మించి అధికంగా యూరియాని వాడుతున్నారని తెలిపారు. ఒక ఎకరానికి మొక్కజొన్న పంటలో 4 బస్తాల యూరియా సరిపోతుందన్నారు. అలాగే రైతులు నానో యురియాని వాడడం వల్ల అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. అలాగే మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు ఇమామే క్టిన్ బెంజోయేట్ 80 గ్రాములు ఒక ఎకరానికి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు నందు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### బెల్లంపల్లి పట్టణంలో

# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే

**బెల్లంపల్లి,డిసెంబర్13,సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణంలోని మొదటి వార్డులో సొంత ఇంటి కల నెరవేర్చుకునే విధంగా ఇండ్ల నిర్మాణం కొరకు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నటువంటి వారి ఇళ్ల వద్దకు వెళ్లి ఇంటి సర్వేలో పాల్గొనడం జరిగింది. ఈ సర్వేలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత మాట్లాడుతూ ఇంటి సర్వే కొరకు వచ్చినటువంటి మున్సిపల్ సిబ్బంది వార్డ్ మెంబర్లకి లబ్ధిదారులు వారి ఇంటి యొక్క స్థల, ధృవీకరణ పత్రాలను రేషన్ కార్డు, ఇంటి స్థలం ఫోటో ఇవ్వగలరని, సొంత ఇల్లు లేని వాళ్ళు సొంత ఇంటి కల నెరవేరే విధంగా ప్రతి ఒక్కరు వార్డు ఆఫీసర్లకు ఇంటింటి సర్వేలో సహకరించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, ఒకటవ వార్డు కౌన్సిలర్ సూరం సంగీత, కమిషనర్ శ్రీనివాస్, వార్డ్ మెంబర్ రవి, వార్డు ప్రజలు పాల్గొనడం జరిగింది.



### జర్నలిస్టుల పై దాడి

# సహించేది లేదు

**- జర్నలిస్టులపై దాడి సిగ్గుచేటు - జర్నలిస్టు భద్రతకు ప్రత్యేక చట్టం రూపొందించాలి - టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

జర్నలిస్టులపై దాడి సహించేది లేదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ అన్నారు. శుక్రవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ విధి నిర్వహణలో ఉన్న మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ విషయంపై తీవ్రంగా ఖండించారు. రోజురోజుకు జర్నలిస్టులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులపై దాడులు అరికట్టేందుకు ప్రభుత్వాలు స్పందించి జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం రూపొందించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల దాడికి నిరసనగా టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిరసన తెలిపి వినతి పత్రాల సమర్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. జర్నలిస్టులపై దాడి చేసిన మోహన్ బాబు పై హత్య నేరం కింద కేసు నమోదు చేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనాలు చేపడతామని స్పష్టం చేశారు.



అనంతరం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, టీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు తారు, బిక్కజి, దేవనూరి రమేష్, రాధాకృష్ణ చారి, అబ్దుల్ హన్నాన్,తిరుపతి చారి,రాజు, శ్రీనివాస్ , వారణాసి శ్రీనివాస్, రమేష్ , మిలీన్ కుమార్ , మోయిన్ , సాయి , రవి, నరేష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# పశువుల వాహనం పట్టివేత

**వాంకిడి డిసెంబర్ 13,సూర్య మేజర్ న్యూస్**

అక్రమంగా తరలిస్తున్న పశువుల వాహనాన్ని శుక్రవారం ఉదయం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని లంజన్వీర ఎక్స్ రోడ్ వద్ద తనిఖీలు నిర్వహించగా వాంకిడి మండలం అకిని గ్రామానికి చెందిన మొహమ్మద్ మోహిముద్దిన్ ఆలీ, అదె సోనేరావు, హైదరాబాద్కు చెందిన రియాజ్ ఖురేషిలు మహారాష్ట్ర వైపు నుంచి ఆసిఫాబాద్ వైపుకు టిఎస్20టి 6061 నంబరు గల వాహనంలో నిబంధనలకు విరుద్ధంగా పశువులను తరలిస్తు పట్టుబడ్డారు. దీంతో ముగ్గురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. వాహనాన్ని సీజ్ చేసి పట్టుబడిన ఎనిమిది పశువులను కాగజ్ నగర్ గోశాలకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.



# బెల్లంపల్లిలో సీఎం కప్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానం

**బెల్లంపల్లి, డిసెంబర్ 13, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి స్టానిక సిఓఈ లో నిర్వహించిన సీఎం కప్ కార్యక్రమంలో భాగంగా సీఎం కప్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ మరియు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత-శ్రీధర్, కౌన్సిలర్ అస్మా షేక్, మాజీ గ్రంథాలయ చైర్మన్ తొంగల మల్లేశం,మాజీ ఎంపీటీసీ మహేందర్ ,సీఈఓ ప్రిన్సిపల్ శ్రీధర్, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో,పిటి టీచర్స్, స్కూల్ సిబ్బంది, క్రీడల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



### ఓంకార్ ఆశ్రమంలో

# గీత జయంతి వేడుకలు

**చింతలమానేపల్లి,డిసెంబర్13,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కర్జవెల్లి గ్రామంలో గురువారం ఓంకార్ ఆశ్రమంలోని రాధాకృష్ణుల మందిరంలో గీతా జయంతి వేడుకలు అంగరంగ వైభవంతో ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ సభ్యులు గీతా జయంతి కార్యక్రమానికి స్వాములను ఆహ్వానించి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. బుధవారం మొదలుకొని గురువారం వరకు రెండు రోజులపాటు ఓంకార్ ఆశ్రమంలో కార్యక్రమాన్ని జరిపారు. 100 జంటలతో కలిసి అగ్ని గుండంలో హెూమం కార్యక్రమం జరిపించి అనంతరం





జగదీశ్వర నందగిరి స్వామి, నారాయణ నందగిరి స్వామి, అభేదా నందగిరి స్వామి, సదా శివానంద స్వామి, బ్రహ్మచారి శివరామస్వామి చే సస్తాంగం కార్యక్రమం ను బోధించడం జరిగింది. ఓంకార ఆశ్రమంలో నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమానికి ఖర్జవెల్లి గ్రామస్తులు చౌదరి నారాయణ పిలవగానే సహకరించి టెంట్ హౌస్ సామాగ్రిని పెట్టుతున్నందున అతనికి ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం భక్తులందరికీ భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై ఇస్లావత్ నరేష్ పాల్గొన్నారు. ట్రస్ట్ సభ్యులు ఘన స్వాగతం పలుకుతూ ఎస్సై నరేష్, సిబ్బందికని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి కర్జవెల్లి వివిధ గ్రామాల భక్తులు, మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిగా

# అదనపు బాధ్యతలు స్వీకరించిన పురుషోత్తం నాయక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిగా జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ శుక్రవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.



# మహాధర్నను విజయవంతం చేయాలి

**తిర్యాణి డిసెంబర్ 13సూర్య మేజర్ న్యూస్**


కోలం జాతి అస్తిత్వం కోసం ఈనెల 16వ తేదీన ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ముందు నిర్వహించే మహాధర్నను జిల్లాలోని కులం జాతి నాయకులు ప్రజలు విజయవంతం చేయాలని ఆ జాతి నాయకులు తిర్యాణి మహధర్నా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మన్నేవార్లను 2002 సంవత్సరంలో ఎస్టీ జాబితా నుండి తొలగించినప్పటికీ దొడ్డి దారిన కోలంవారు అని ముద్ర వేసుకొని తమ జాతిలోకి ప్రవేశించారని తెలిపారు. షెడ్యూల్ కోడు 12 తర్వాత కోలం వార్ అని తోకను తగిలించుకొని మన్నె వార్ గ్రామాలను కోలం గ్రామాలుగా మారుస్తూ నిజమైన కోలం జాతికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, కులగణన సర్వేలో మన్నేవార్ కోలం అని నమోదు చేసుకున్నారని మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కోలం జాతికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా ఐటిడిఏ కార్యాలయం ముందు మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోలం సంఘ నాయకులు అధ్యక్షులు బోజ్జిరావు, ఆత్రం భీమ్రావు,టేకం రాజు, పూసం రాజు,తదితరులు పాల్గొన్నారు.



# బెల్లంపల్లి పరిధిలోని ఆరోగ్య కేంద్రాలను పరిశీలించిన జిల్లా వైద్యాధికారి

**బెల్లంపల్లి, డిసెంబర్ 13, సూర్య మేజర్ న్యూస్:**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ బెల్లంపల్లి పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని వైద్యులు, వైద్య సిబ్బందితో శుక్రవారం రోజున సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య, ఆయుష్మాన్ ఆరోగ్య ఉప కేంద్రాలలో అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కార్యక్రమాల అమలులో టార్గెట్లను పూర్తిచేయాలని, మాతాశిశు సంరక్షణ టీకాల కార్యక్రమాలు 100శాతం చేయాలని, సమయపాలన పాటిస్తూ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది అందుబాటులో ఉంటూ మందుల వివరములు రోజువారిగా చూసుకోవాలని ఎక్స్పైరీ డేట్ దగ్గర ఉన్న మందులను తీసివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సుధాకర్ నాయక్, నాందేవ్, మానస, సుచరిత, రమేష్, కిరణ్,లక్ష్మణ్, అవినాష్, సంపత్ రెడ్డి, వైద్య సిబ్బంది మీడియా అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# ఉమ్మడి అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం

**- నిర్బంధాలను అదిగమించి ప్రజా సమస్యలపై పోరాడుతాం**
**- బిఆర్ఎస్వి యువజన నాయకుల డిమాండ్**



**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :** ఇటీవలి కాలంలో అసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనలో మరణించిన శైలజ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఎంతో ఉన్నత భవిష్యత్తు కలిగిన విద్యార్థిని శైలజ మరణానికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహిస్తూ ఇన్చార్జి మంత్రి గా ఉన్న సీతక్క గారు వెంటనే ఆ కుటుంబానికి న్యాయం చేయాలని బిఆర్ఎస్వి యువజన విభాగం నాయకులు డిమాండ్ చేసారు. ఖానాపూర్ మండల కేంద్రంలో ఇంచార్జి మంత్రి సీతక్క పర్యటన సందర్భంగా బిఆర్ఎస్వి నాయకులను పోలీసులు ముందస్తుగా గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా నెలకొని ఉన్న అనేక సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరుగుతుందని విమర్శించారు. అలాగే బిఆర్ఎస్వి చేపట్టిన గురుకులాల బాటలో భాగంగా గురుకులాల్లో నెలకొన్న అనేక సమస్యలు తీర్చిన తరువాతనే ఖానాపూర్ నియోజకవర్గంలో పర్యటించాలని తెలిపారు. అదే విధంగా గత సంవత్సరం మిట్ట మధ్యాహ్నం ఖానాపూర్ పట్టణ కేంద్రంలో జరిగిన చెట్పల్లి ఆలేఖ్య హత్య కేసు ఒక వైపు నీరుగారిపోతుంది అని, ఆ కుటుంబానికి న్యాయం చేస్తామన్న మంత్రి , కుటుంబానికి ఎటువంటి న్యాయం చేయకపోవడం బాధాకరమని తెలిపారు. ఇప్పటికైనా మంత్రి చొరవ తీసుకోని న్యాయం చేయాలనీ డిమాండ్ చేసారు. కేవలం జిల్లాకు వచ్చి కొబ్బరికాయలు కొట్టి శిలాఫలకాలు ప్రారంభించిపోతున్నారే తప్ప, నూతనంగా ఎలాంటి పనులు ప్రారంభించడం లేదని తెలిపారు. ఇందులో శ్రవణ్, సుమిత్, మహిపాల్, ఇతర బిఆర్ఎస్వి నాయకులు ఉన్నారు.

జీతాల కోసం

# మెప్మాల పోరు

**- హైదరాబాద్ లో మెప్మా సిబ్బంది అరెస్టు.**



**బెల్లంపల్లి,డిసెంబర్13,సూర్యమేజర్ న్యూస్:** గత తొమ్మిది నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, జీతాలు లేక కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుతున్నామని బెల్లంపల్లి పట్టణ పేదరిక నిర్మూలన పథకం మెప్మా ఉద్యోగులు తెలిపారు. ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసుకున్న ప్రభుత్వ పెద్దలు, అధికారులు పట్టించుకోవడంలేదని, సర్కారు బిల్లులు చెల్లించడం లేదని, పైరవీలు చేసుకున్న వాళ్లకే నిధులు విడుదల చేస్తున్నారనీ శుక్రవారం రోజున హైదరాబాద్‌లో రాష్ట్రవ్యాప్త మహా ధర్నాకు వెళ్లినట్లు బెల్లంపల్లి మెప్మా రిసోర్స్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు నమసాని అరుణ ఓ ప్రకటనలో తెలియజేశారు. ధర్నాకు వెళ్తున్న బెల్లంపల్లి మెప్మా సిబ్బంది ని హైదరాబాద్‌లో అరెస్టు చేసి సాయంత్రం విడుదల చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పర్వతి మంగ, కార్యదర్శి రుక్మిణి, విజయ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.


# సుభాష్ నగర్లో ఫైలేరియా నిర్ధారణ పరీక్షలు చేసిన వైద్య సిబ్బంది



**ఖానాపూర్ ,సూర్య మేజర్ న్యూస్ :** ఖానాపూర్ పట్టణంలోని 12వ వార్డు సుభాష్ నగర్ కాలనీలో ఫైలేరియా (బోధకాలు) నిర్ధారణ పరీక్షలు మైక్రో ఫైలేరియా నైట్ బ్లడ్ సర్వే ను పిహెచ్సి పెంబి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ షాజియ షబ్బీర్ పాష మాట్లాడుతూ ఫైలేరియా వ్యాధి సోకిన రోగులలో రాత్రి వేళల్లో మాత్రమే శరీరం లో క్రిములు చురుకుగా ఉంటాయని, అందుకే రాత్రి వేళల్లో మాత్రమే ఫైలేరియా నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో నాయకులు షబ్బీర్ పాషా , కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సలీం ఖాన్, డాక్టర్ చందన, సిహెచ్ఓ మీరాబాయి, సూపర్వైజర్ ప్రేమలత,వైద్య సిబ్బంది నారాయణ, సోమేశ్వర్, ఏఎన్ఎం లు పద్మ, లావణ్య, స్వాతి, గంగమణి, పార్వతి, హెల్త్ అసిస్టెంట్ నారాయణ,మధు, ఆశవర్కర్లు ఎస్ యూట్ రాజు, సోమ హెచ్ ఎస్ ఎం తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**బెల్లంపల్లి, డిసెంబర్ 13, సూర్య మేజర్ న్యూస్:** అక్రమంగా తరలిస్తున్న 4.9 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని బెల్లంపల్లి టూ టౌన్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై కథనం ప్రకారం పట్టణంలోని శుభాష్ నగర్ కు చెందిన ఎం డీ జబీల్ అనే వ్యక్తి ఓమిని వాహనం నెంబర్ ఎం హెచ్ 34 కే 7098 లో 4.9 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ప్రజల వద్ద తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అమ్ముకోవడానికి వెళ్తుండగా సుభాష్ నగర్ లో శుక్రవారం సాయంత్రం వాహన తనిఖీ చేస్తుండగా ఓమిని వాహనంలో అక్రమంగా బియ్యం తరలిస్తుండగా పట్టు బడ్డాడని ఎస్సై తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## మద్యానికి బానిసై వ్యక్తి మృతి

**కడెం సూర్య మేజర్ న్యూస్ :** మద్యానికి బానిసై ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన నిర్మల్ జిల్లా కడెం మండలంలో చోటుచేసుకుంది. మంగళవారం కడెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కడెం మండలంలోని ఉప్పెర గూడెం గ్రామానికి చెందిన కమ్మరి బాలరాజు అనే 30 సంవత్సరాల వయసుగల వ్యక్తి మద్యానికి బానిసై గత రాత్రి ఇంట్లో త్రాడుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం ఉదయం గమనించిన కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించడంతో కడెం ఇంచార్జ్ ఎస్సై శంకర్, కడెం ఏఎస్ఐ దేవ్ ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతుని భార్య నవీన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు.

ఖానాపూర్ నియోజక వర్గాన్ని

# మరింత అభివృద్ధి చేస్తాం

**- మహిళల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం**
**- రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్. :** మహిళా అభివృద్దే ప్రభుత్వ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యు.ఎస్, మహిళా, శిశు సంక్షేమ శాఖ, ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శుక్రవారం



సాయంత్రం ఖానాపూర్ పట్టణ సమీపంలోని మస్కాపూర్ అర్బన్ పార్క్ ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విఠల్ లతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇందిరా క్రాంతి పథకం, బ్యాంకు లింకేజీ, మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళా అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయంగా, మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. పావలా వడ్డీకే కోటి మంది మహిళలకు రుణాలను అందిస్తామని, మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగేలా 17 రకాల వ్యాపారాలను గుర్తించామని అన్నారు. బ్యాంకు రుణాలు తీసుకోవడం, తిరిగి చెల్లించడంలో జాతీయ స్థాయిలో అవార్డులు తిసుకుంటున్న మహిళలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. మహిళల కోసం ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించేలా హైదరాబాద్ శిల్పారామం లో షాప్స్ మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుకుంటూ, ఆకాశమే హద్దుగా మహిళలు ఎదగాలని అన్నారు. అంగన్వాడీ, మహిళా సంఘాల మహిళలకు త్వరలోనే చీరలకు పంపిణీ చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లను నియోజకవర్గానికి 3500 ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. గంగాపూర్ బ్రిడ్జికి 20 కోట్లను మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. 9 కోట్లతో కడెం ప్రాజెక్టు, సదర్ మాట్ బ్యారేజ్ కి నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. మారుమూల గ్రామాల అభివృద్ధి ప్రథమ ప్రాధాన్యతగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఖానాపూర్ నియోజకవర్గం అభివృద్ధి కి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రహదారులు, సిసి రోడ్లు, డ్రైనేజీలకు నిధులు మంజూరు చేసి పనులు చేపట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నూతనంగా ఇద్దరు డాక్టర్లు, 3 అంబులెన్స్ ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.

ఖానాపూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హామీ ఇచ్చిన ప్రతి పథకాన్ని అమలు చేస్తామని, నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. అనంతరం అంబులెన్సు, ఇందిరా క్రాంతి పథకం మహిళా శక్తి 60 కోట్ల బ్యాంకి లింకేజీ చెక్కును, అలాగే 1 కోటి 30 లక్షల వడ్డీ లేని రుణాలను మహిళలకు మంత్రి, కలెక్టర్ చెక్కులను అందజేశారు. అనంతరం సత్తెనపల్లి లో 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని అధికారులతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు తీరును వివరించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీఓ రత్న కళ్యాణి , మున్సిపల్ చైర్మన్ రాజుల సత్యం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, పంచాయతీరాజ్ శాఖ ఈఈ శంకరయ్య, తాహసిల్దార్లు శివరాజ్, సుజాత, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.